లైజన్ ఆఫీసర్ల వివరాలు ప్రకటించాలి

శ్రీరాంపూర్, మార్చి 19 : సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్లలో నియమించిన బీసీ లైజనింగ్ ఆఫీసర్ల వివరాలను ఆయా ఏరియాల్లో నోటీసు బోర్డులపై ఏర్పాటు చేయాలని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్‌తో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యాజమాన్యం బీసీ లైజన్ ఫీసర్ల వివరాల సర్కులర్ జారీ చేసిందన్నారు. కానీ గనులు, ఓసీపీలపై నోటీసు బోర్డులో వివరాలు పెట్టలేదని ఆరోపించారు. సీఎండీ ఆదేశించినా అధికారులు ప్రకటించకపోవడంపై మండిపడ్డారు. అలాగే సింగరేణిస్థాయిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజిస్టర్ సంఘాల నాయకులు, రిజిస్టర్ ట్రేడ్ యూనియన్ నాయకులను పిలిచి ఉద్యోగుల సంక్షేమం, వారికి రావాల్సిన ఆర్థిక, సామాజికపరమైన, ఉద్యోగోన్నతులపై యాజమాన్యం చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, కేంద్ర చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ పొగాకు రమేశ్, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ అన్వేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సికిల్‌సెల్‌పై అవగాహన

మంచిర్యాల అర్బన్, మార్చి 19 : మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం వైద్యులు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో సికిల్‌సెల్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సికిల్ సెల్, ఎనీమియాపై ప్రజల్లో అవగాహన, వైద్య పరీక్షలు నిర్వహించేందుకు జిల్లాలో వైద్యులు, వైద్య సిబ్బందికి, డేటాఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ అందించారు. రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ డా. దీక్షిత, అసోసియేట్ ప్రొఫెసర్లు డా.రాధిక, డా.శ్రీధర్ శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్ అనిత, డెమో వెంకటేశ్వర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నస్పూర్, మార్చి 19 : మంచిర్యాల జిల్లాలో 21 నుంచి జరిగే పదోతర గతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఈవో యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో 4,730 మంది బాలురు, 4,468 మంది బాలికలు పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. గతంలో ఫెయిల్ అయిన 221 మంది కూడా పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. సందేహాలుంటే కంట్రోల్ రూమ్ 70324 63114 గానీ, 94406 88034 నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు.

వార్షికోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

సీసీసీ నస్పూర్, మార్చి 19 : సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్ అధికారులకు సూచించారు. సీసీసీ నస్పూర్‌లోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల 17వ వార్షికోత్సవ వేడుకలను 22న కళాశాల ఆవరణలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాస్ బుధవారం కళాశాలలో పర్యటించారు. ఏర్పాట్లను పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అరవిందరావు, పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నరసింహస్వామి, ఏరియా వర్క్‌షాప్ డీజీఎం రవీందర్, సివిల్ డీజీఎం ఆనంద్‌కుమార్, కళాశాల కరస్పాండెంట్ రాజేశ్వర్, సివిల్ ఎస్ఈ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో రికార్డు ఉత్పత్తి

కాసిపేట, మార్చి 19 : మందమర్రి ఏరియా కాసిపేట-2 ఇంక్లైన్ గనిలో మంగళవాం ఒక్క రోజులోనే 646 టన్నుల బొగ్గు ఉత్పత్తితో రికార్డు సాధించింది. ఇదే ఉత్సాహంతో ఉత్పత్తి కొనసాగించాలని, అందరూ క్రమ శిక్షణతో పనిచేయాలని సిబ్బందికి గని మేనేజర్ లక్ష్మీనారాయణ సూచించారు. అధికారులు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, ఉద్యోగులు, యూనియన్ నాయకులకు అభినందనలు తెలిపారు.

హౌస్ అరెస్ట్ హేయమైన చర్య

- ముందస్తు అరెస్టులపై బీఆర్ఎస్ నాయకుల మండిపాటు

చెన్నూర్ రూరల్ : అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు

కాసిపేట : తిరుపతి నాయక్‌ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

కోటపల్లి/కాసిపేట/చెన్నూర్ రూరల్, మార్చి 19 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు చేతకాక, బీఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్ట్ చేస్తున్నదని, ఇది హేయమైన చర్య అని పార్టీ నాయకులు మండిపడ్డారు. అసెంబ్లీ ముట్టడి నిరసనలో భాగంగా బుధవారం పలువురిని పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కోటపల్లి మండల నాయకులు కొట్టె నారాయణ, పిల్లి సమ్మయ్య, రాళ్ల బండి శ్యామ్ సుందర్, అక్కల మధూకర్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కాగా, వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం అధోగతి పాలన నడుస్తున్నదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులు, మహిళలు, తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. కాసిపేట మండలం లంబాడీతండా(డీ) గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు అజ్మీరా తిరుపతి నాయక్‌ను పోలీసులు హౌస్‌అరెస్ట్ చేశారు. ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గ్రామాల్లో చేసిన పనులకు సంబంధించి బిల్లు రాక అప్పులపాలైతే తమకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అన్నీ చూస్తున్నారని, సరైన సమయంలో ప్రభుత్వానికి బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, బిల్లులు వచ్చేదాకా పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. చెన్నూర్ మండల సర్పంచులతో పాటు ప్రజా ప్రతినిధులను చెన్నూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కిష్టంపేట మాజీ సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్ తెలిపారు. గతంలో జీపీల్లో చేసిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయిత సురేశ్ రెడ్డి, పెద్దపోలు రవి గౌడ్, చారి తదితరులున్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దు

మాట్లాడుతున్న నీపీ అంబర్ కిశోర్ ఝా

మంచిర్యాల అర్బన్, మార్చి 19 : పోలీసు సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దని, సమన్వయంతో ముందుకుసాగాలని రామగుండం కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. రామగుండం కమిషనరేట్‌లో బుధవారం అధికారులు, ఏఆర్ సిబ్బందికి పోలీస్ దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీ హాజరై, సిబ్బందితో మాట్లాడారు. సమస్యలు, వినతులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి విధులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, వామన మూర్తి, సంపత్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ రుసుము వసూలుపై దృష్టిపెట్టాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 19 : లే-అవుట్ భూముల క్రమబద్ధీకరణలో భాగంగా ఎల్ఆర్ఎస్-2020 ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల నుంచి రుసుము వసూలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు. ఆసిఫాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి, కమిషనర్ రత్నం భుజంగరావు, ఎంపీడీవో, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్ కుమార్‌తో సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, పీటీఎస్ కార్యదర్శి తిరుపతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమాల అమలుపై కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, డీఎంహెచ్‌వో కారి సీతారాం, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేశ్, సీడీపీవో రేణుక, మహిళా సాధికారత సమన్వయకర్త శారద, సభ్యులు మమత, రాణి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చూడాలి

దాంపూర్ గ్రామంలో పర్యవేక్షిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

భీమారం, మార్చి 19 : వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. దాంపూర్ గ్రామ పంచాయతీని బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో నీటి సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభమవగా పనులను, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇండ్ల పనులు త్వరగా చేయాలని, అధికారులు, గుత్తేదారు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని టీచర్‌కు సూచించారు. గ్రామంలో పర్యటించి ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, వ్యర్థాలను సేకరించి డంప్ యార్డ్‌కు తరలించాలని కార్యదర్శి శ్రీనివాస్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బన్సీలాల్, ఎంపీడీవో మధుసూదన్ పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

వివాహ వేడుకల్లో చిన్నయ్య

కాసిపేట, మార్చి 19 : కాసిపేట మండలం రొట్టిపల్లి పంచాయతీ పరిధి చిక్రంగూడ గ్రామ పటేల్ చిక్రం భీము కొడుకు శంకర్ వివాహ వేడుకలకు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరయ్యారు. ఈ మేరకు నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ మండల ధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ సర్పంచులు, ఆది వాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రుణాల పేరిట స్కాం.. ఒకరి అరెస్ట్

వివరాలు వెల్లడించిన మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్

మంచిర్యాల అర్బన్, మార్చి 19 : రుణాల పేరిట స్కాం చేసిన కేసులో ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ తెలిపారు. బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం.. చోళ మండల ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీలో హౌసింగ్ ఫైనాన్స్‌లో రూ.1.39 కోట్లకు పైగా స్కాం జరిగిందని గత జనవరి 9న జోనల్ లీగల్ మేనేజర్ గంగన్‌దీప్ అగర్వాల్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అదే కంపెనీలో పని చేసే మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ చల్ల ప్రవీణ్ రెడ్డి, కరీంనగర్ ఏరియా ఏసీఎం చిట్టెటి అశోక్ రెడ్డి పథకం ప్రకారం కత్తెరసాల, కిష్టంపేట గ్రామాల్లో చనిపోయిన వారి పేరిట డబ్బు తీసుకొని సొంతానికి వాడుకున్నట్లు విచారణలో తేలింది. ఈ మేరకు చల్లా ప్రవీణ్ రెడ్డిని బుధవారం ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు. త్వరలోనే వీరికి సహకరించిన మరికొందరిని అరెస్ట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ సీఐ ప్రమోద్ రావు, ఎస్ఐ కిరణ్ కుమార్ ఉన్నారు.

అడవి పంది దాడి.. ఇద్దరికి గాయాలు

సిర్పూర్(యూ), మార్చి 19 : సిర్పూర్(యూ) మండల కేంద్రంలో బుధవారం అడవి పంది దాడిలో ఇద్దరు మహిళలు గాయపడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఇంటి ఎదుట పనులు చేసుకుంటున్నారు. అదే సమయంలో ఓ అడవి పందిని కుక్కలు తరుమడంతో వీధిలోకి పరుగెత్తుకుంటూ వచ్చింది. గమనించిన మహిళలు కేకలు వేశారు. బెదిరిపోయిన అడవి పంది మున్నీబీ, సావిత్రీబాయిపై దాడిచేసింది. వారికి గాయాలవగా, జైనూర్ ప్రభుత్వ దవాఖానకు, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

ఒకరి ఆత్మహత్య

నెన్నెల, మార్చి 19 : భార్య కాపురానికి రావడంలేదని భర్త పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నెన్నెల మండలం చిత్తాపూర్ గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం చిత్తాపూర్ గ్రామానికి చెందిన మగ్గిడి రాజ్‌కుమార్‌కు 2018లో లావణ్యతో వివాహం జరిగింది. ఇద్దరు సంతానం. రాజ్‌కుమార్ నిత్యం మద్యం తాగి భార్యతో గొడవపడేవాడు. గొడవ జరిగిన ప్రతీసారి లావణ్య తల్లిగారింటికి పోయి వచ్చేది. ఇటీవల రాజ్‌కుమార్ అతిగా మద్యం తాగుతూ భార్యను కొట్టేవాడు. దీంతో విసుగు చెందిన లావణ్య పుట్టింటికి వెళ్లిపోయింది. మంచిగా ఉంటానని చెప్పి ఇంటికి తీసుకువచ్చాడు. మరల అతిగా తాగి వచ్చి గొడవ చేయడంతో ఆమె తిరిగి పుట్టింటికి వెళ్లింది. ఆ బాధతో అతిగా మద్యం సేవించాడు. అదే మత్తులో మంగళవారం గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి పట్టివేత

తిర్యాణి, మార్చి 19 : మండలంలోని నాయికపుగూడ గ్రామానికి చెందిన మేండ్రపు చిన్నయ్య వద్ద 870 గ్రాముల గంజాయిని బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. సమాచారం మేరకు అతడి ఇంట్లో సోదాలు చేయగా, గంజాయి పట్టుబడిందని పేర్కొన్నారు. దాని విలువ రూ.21వేలు ఉంటుందని, సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఎస్ఐ వెంట సిబ్బంది ఉన్నారు.

సైబర్ కేసు నమోదు

రామకృష్ణాపూర్, మార్చి 19 : రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరగాళ్ల మోసానికి గురై బాధితుడు నగదు పోగొట్టుకున్నాడని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ ఎస్ఐ జీ రాజశేఖర్ బుధవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బాధితుడు రైల్వే టికెట్ క్యాన్సిల్ కోసం కస్టమర్‌కేర్ సపోర్ట్ కోసం గూగుల్‌లో నంబర్ వెతికి కాల్ చేసి, టికెట్ క్యాన్సిల్ చేయాలని అభ్యర్థించాడు. అదికాస్త సైబర్ నేరగాళ్లకు వెళ్లింది. వారు పంపిన లింక్‌ను బాధితుడు ఓపెన్ చేశాడు. బ్యాంక్ ఖాతా నుంచి బ్యాలెన్స్ చెక్ చేసుకోవాలని చెప్పడంతో, బాధితుడు పిన్ ఎంటర్ చేయగానే రూ.52 వేలు కట్ అయ్యాయి. తాను మోసపోయానని తెలుసుకున్న బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

మాదారంలో కొండచిలువ

తాండూర్, మార్చి 19 : తాండూర్ మండలం మాదారం టౌన్‌షిప్‌లో సాయి టెంపుల్, సీ క్లాస్ క్వార్టర్స్ వెళ్లేదారిలో మంగళవారం రాత్రి 10 ఫీట్ల పొడవు గల కొండచిలువ ప్రత్యక్షమైంది. అటుగా వెళ్తున్న యువకులు గమనించి, భయాందోళనకు గురై పరుగులు తీశారు. అనంతరం చాకచక్యంగా వ్యవహరించి, కొండచిలువను ప్రాణాలతో పట్టుకున్నారు. అటవీ ప్రాంతంలోకి పంపించారు. రాత్రి వేళలో అటువైపు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

21లోగా వివరాలు అందజేయాలి

మంచిర్యాల (ఏసీసీ), మార్చి 17 : కేంద్ర ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు తమ వాటాను పొందేందుకు తమ బ్యాంక్ ఖాతా వివరాలు, పాసు బుక్ పత్రులను ఈ నెల 21వ తేదీలోగా కలెక్టరేట్‌లోని తమ కార్యాలయంలో అందించి, ఆన్‌లైన్‌లో పొందుపర్చుకోవాలని మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ కళాశాల తమ లెటర్ హెడ్‌పై ఖాతా వివరాలతో పాటు స్టేట్‌మెంట్ ప్రతిని జత చేయాలని సూచించారు.

సీఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ

జైపూర్, మార్చి 19 : సీఐఎస్ఎఫ్ రైజింగ్ డే సందర్భంగా జైపూర్ సింగరేణి విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం ఆ అధికారులు సిబ్బందితో కలిసి సైకిల్ ర్యాలీ తీశారు. ఎస్టీపీపీ నుంచి పెగడపల్లి వరకు ర్యాలీ సాగింది. ముగింపు సందర్భంగా గ్రామంలో రైజింగ్ డేకు సంబంధించి వీడియో ప్రదర్శించారు. కమాండెంట్ యోగేశ్ పర్మార్, ఈడీ కే శ్రీనివాసులు, ఏజీఎం ప్రసాద్, చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో యువజనోత్సవాలు

కాగజ్‌నగర్, మార్చి 19 : కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నెహ్రూ యువ కేంద్రం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా హాజరయ్యారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని, దేశ అభివృద్ధిలో యువత పాత్ర గొప్పదని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహం, ఆసిఫాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కనకయ్య, అధ్యాపకులు జనార్దన్, రాజేశ్వర్, శారద, దత్తాత్రేయ, వెంకటేశ్వర్లు, దేవేందర్, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రామ్ అసిస్టెంట్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు కృషిచేయాలి

కోటపల్లి, మార్చి 19 : అటవీ ప్రాంతాలు, ప్లాంటేషన్లలో అగ్ని ప్రమాదాల నివారణకు కృషిచేయాలని అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేశ్ కుమార్ పేర్కొన్నారు. శంకరాపూర్ ప్లాంటేషన్‌లో బుధవారం గ్రామస్తులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్, వాచర్లు లచ్చన్న, ఓదెలు, సంజీవ్ పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్, మార్చి 19 : అడవులు, ప్లాంటేషన్లలో అగ్నిప్రమాదాల వల్ల కలిగే నష్టాలపై పొన్నారం చాకెపల్లి గ్రామస్తులకు నీలగిరి ప్లాంటేషన్‌లో మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేశ్ కుమార్ అవగాహన కల్పించారు. అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీవో కార్యాలయం ఎదుట నిరసన

మంచిర్యాల అర్బన్, మార్చి 19 : మంచిర్యాల ఆర్టీవో అధికారులు తన వాహనం రిజిస్ట్రేషన్ చేయడంలేదని ఓ వాహనదారుడు కార్యాలయ ఆవరణలో బుధవారం నిరసన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన కత్తి రాజేందర్, జగిత్యాలలో మధ్యవర్తి ద్వారా మరొకరికి చెందిన ఎన్‌వోసీతో మారుతి వ్యాగనర్ కార్ కొనుగోలు చేశాడు. రిజిస్ట్రేషన్ కోసం మంచిర్యాల ఆర్టీవో కార్యాలయంలో ఎన్‌వోసీతో పూర్తి డిజిటల్ డాక్యుమెంట్లు సమర్పించాడు. కాగా, సూపరింటెండెంట్ స్వర్ణలత రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితుడు ఆరోపించాడు. కారు విక్రయించిన వ్యక్తితో వీడియో కాల్ మాట్లాడించాలనడంతో కంగుతిన్నట్లు పేర్కొన్నాడు. ఎంత ప్రశ్నించినా రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఉన్నతాధికారులను సంప్రదించినట్లు తెలిపాడు. ఈ విషయమై ఇన్‌చార్జి డీటీవో సంతోష్‌ను ఫోన్‌లో సంప్రదించగా, యజమాని ఎవరో తెలుసుకునేందుకే వీడియో కాల్ మాట్లాడించాలని తెలిపినట్లు చెప్పారు. వేరే ఉద్దేశం లేదని, తర్వాత బాధితుడి సమస్య పరిష్కరించామని వెల్లడించారు.

దరఖాస్తు చేసుకోవాలి

బెజ్జూర్, మార్చి 19 : వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 2025-25 సంవత్సరానికి గాను మహిళా రైతులు వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాసుత చేసుకోవాలని ఏఈవో శ్రీధర్ సూచించారు. మండలంలోని పోతెపల్లిలో ఏర్పాటు సమావేశంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం, ఇతురులకు 40 శాతం రాయితీపై పనిముట్లు అందించనున్నట్లు తెలిపారు. పోతెపల్లిలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. మండలంలో బ్యాటరీ ప్రేయర్లు-6, పయర్ ప్రేయర్లు-6, రోట్‌వేటర్-3, కల్టివేటర్-4 అందుబాటులో ఉన్నాయన్నారు.

వీడ్కోలు వేడుకలు

సీసీసీ నస్పూర్, మార్చి 19 : సీసీసీ సింగరేణి పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం తరపున విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కరస్పాండెంట్ రాజేశ్వర్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు, హెచ్ఎం సంతోష్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రి, మార్చి 19 : మందమర్రిలోని సింగరేణి పాఠశాల ఆవరణలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథి మందమర్రి ఏరియా జీఎం, పాఠశాల కరస్పాండెంట్ ఎస్ శ్యాంసుందర్ హాజరై, విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దండేపల్లి, మార్చి 19 : దండేపల్లి జడ్పీ ఉన్నత, వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. హెచ్ఎంలు శ్రీనివాస్, విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాల, తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆకాంక్షించారు.

కన్నెపల్లి, మార్చి 19 : వీగాం జడ్పీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో గంగామోహన్, ఎంఈవో రాధాకృష్ణమూర్తి హాజరై, విద్యార్థులకు పరీక్ష సామగ్రి, హాల్ టికెట్లు అందజేశారు. ఉపాధ్యాయులు జమున, మౌనిక, నానయ్య, ఆర్‌ర్పీ వెంకటేశ్, సిబ్బంది నిర్మల, అనితాదేవి, వెంకట్రాం, ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, మార్చి 19 : పొన్నారం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంఈవో దత్తుమూర్తి హాజరై, విద్యార్థులకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, మార్చి 19 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంఈవో జయరాజ్, డిప్యూటీ తహసీల్దార్ దౌలత్, ఎస్ఐ ఇస్తావత్ నరేశ్ హాజరయ్యారు. కానిస్టేబుల్ బసర్కర్ కాంత అధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు.

పాఠశాల వార్షికోత్సవం

చెన్నూర్ టౌన్, మార్చి 19 : చెన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల డీఈవో యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అ